క్లుప్తంగా

బాబా సేవలో ఎమ్మెల్యే వెంకటేగౌడ



బాబా విగ్రహం ఎదుట అగరుబత్తీలు వెలిగిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

పలమనేరు: పట్టణంలోని సాయిబాబా ఆలయంలో గురువారం నిర్వహించిన పౌర్ణమి పూజలకు స్థానిక ఎమ్మెల్యే వెంకటేగౌడ హాజరయ్యారు. ఆయనకు అర్చకులు స్వామి వారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో గంగవరం నాయకులు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, ప్రహ్లాద, చలపతిరెడ్డి, గిరిరాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బస్‌స్టేషన్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి



బస్‌స్టేషన్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి

సోమల: మండల కేంద్రంలో దాదాపు రూ.50 లక్షలతో నిర్మిస్తున్న బస్‌స్టేషన్ పనులను ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి గురువారం పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. బస్సులు వచ్చి పోయేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కరెంటు స్తంభాలు మార్చాలని ఏఈ మహేందర్ రెడ్డిని, అలాగే బస్‌స్టాప్ ప్రాంగణంలో సీసీ రోడ్డు త్వరితగతిన పూర్తి చేయించాలని పీఆర్ జేఈ ఆనంద్‌కు ఆదేశించారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి, కందూరు సర్పంచ్ బాషా మసూద్, మాజీ ఎంపీటీసీ రమణయ్య, వాటర్ షెడ్ వైస్ చైర్మన్ పీఎల్ఆర్ రాజారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీరాములు, నియోజకవర్గ సోషల్ మీడియా కో–కన్వీనర్ షేక్ బాషా, సచివాలయ కన్వీనర్ ఐలా సూరి తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల నిరసన

పలమనేరు: తమ దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని పట్టణానికి చెందిన రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘ నాయకులు మనోహర్‌రెడ్డి కోరారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సంఘ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రత్నారెడ్డి, పొన్నుడి, వెంకటక్రిష్ణ, విజయకుమార్, కన్నయ్య, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

27న కంటి వైద్య శిబిరం

పుంగనూరు: పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఈనెల 27న కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు చెంగారెడ్డి గురువారం తెలిపారు. శంకర్‌నేత్రాలయ సౌజన్యంతో ఈ శిబిరాన్ని ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అందుబాటులో ఎరువులు



పులిచెర్ల రైతు భరోసా కేంద్రంలో నిల్వ ఉన్న ఎరువులు

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో రైతులకు కావలసిన ఎరువులు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ శాఖాధికారి శ్రీనివాసులు తెలిపారు.ప్రస్తుతం వరి, వేరుశనగ పంటలు సాగులో ఉండటం దృష్టిలో ఉంచుకుని వ్యవసాయశాఖ ఎరువులకు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుందన్నారు. ప్రస్తుతం యూరియా 50టన్నులు, కాంప్లెక్స్ 10టన్నులు, డీఏపీ 5టన్నులు అందుబాటులో ఉందని చెప్పారు. కావలసిన రైతులు రైతుభరోసా కేంద్రాలలో సంప్రదించాలన్నారు.

'ఆసరా' పంపిణీ రేపు

పెద్దపంజాణి: మండల కేంద్రంలో శనివారం ఉదయం 10 గంటలకు నాల్గవ విడత ఆసరా పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే వెంకటేగౌడ చేతుల మీదుగా నిర్వహించనున్నట్టు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ బాగా రెడ్డి గురువారం తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు మెగా చెక్కును ఎమ్మెల్యే పంపిణీ చేస్తారని, డ్వాక్రా మహిళలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేడు మాంసం, మద్యం విక్రయించరాదు

పలమనేరు: గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలో మద్యం, మాంసం దుకాణాలు తెరవరాదని మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణ సమీపంలోని దాబాలు, హోటళ్లు, మాంసాహార స్టాళ్లు, రెస్టారెంట్లు..ఇలా ఎవరైనా వ్యాపారాలు చేస్తే జరిమానాలు తప్పవని హెచ్చరించారు.

ఓటుహక్కు ఒక బాధ్యత

- ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం
- మూడు నియోజకవర్గాల్లో అవగాహన ర్యాలీలు, మానవహారాలు
- పలమనేరులో మాట్లాడిన ఆర్డీఓ మనోజ్‌కుమార్‌రెడ్డి



పలమనేరు: అవగాహన ర్యాలీలో ఆర్‌డీఓ



సదుం: ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు



రొంపిచెర్ల: ఉర్దూ ఉన్నత పాఠశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థినులు, ఉపాధ్యాయులు



పెద్దపంజాణి: స్వస్తిక్ మార్క్ ఆకారంలో కూర్చున్న విద్యార్థులు

పలమనేరు: ఓటుహక్కును ఒక బాధ్యతగా భావించి ఓటర్లు నిర్భయంగా వినియోగించుకోవాలని పలమనేరు ఆర్డీఓ మనోజ్‌కుమార్ రెడ్డి అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి వివిధశాఖల అధికారులు, బీఎల్వోలు, సెక్టోరల్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లు మెప్మా మహిళలతో కలిసి పట్టణంలోని అంబేడ్కర్ సర్కిల్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అక్కడ మానవహారం ఏర్పాటు చేశారు. ఆర్డీఓ మాట్లాడుతూ, ప్రపంచంలోని పలు దేశాల్లో వర్ణ, విద్య, ధన, లింగ తదితర ప్రాతిపదికలతోనే ఓటు హక్కు ఉందని, ప్రజాస్వామ్య భారతదేశంలో వయోజనులందరికీ ఓటు హక్కు ఉండడం గొప్ప విషయమన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఎంత ముఖ్యమో ఓట్లు కూడా అంతే కీలకమని, మంచి నాయకత్వం కోసం ఓటు హక్కు వినియోగం చాలా ముఖ్యమన్నారు. భారత ఎన్నికల సంఘం ఆవిర్భవించిన రోజునే ఓటర్ల దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. అనంతరం పట్టణానికి చెందిన సీనియర్ ఓటర్లను సన్మానించారు. ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. అలాగే అన్ని సచివాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లోనూ ఇదే కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశులు బహుమతులను అందజేశారు. అలాగే గంగవరం మండలంలో తహసీల్దార్ అమరనాథ్ ఆధ్వర్యంలో ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ కుప్పుస్వామి, ఏడీ కిశోర్‌నాయక్, మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్,ఎంపీడీఓ విద్యాసాగర్, ఎంఈఓలు లీలారాణి, వేణుగోపాల్ రెడ్డి, ఏఓ సంధ్య, సీడీపీఓ ఇందిరా, వైస్ ప్రిన్సిపల్ విజయశేఖరం, గంద్రాజుపల్లె టీచర్‌రవి తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్లకు సన్మానం

పెద్దపంజాణి: జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద రంగవల్లుల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. అలాగే సీనియర్ ఓటర్లను సన్మానించారు. స్కూలు పిల్లలు, అధికారులు, నాయకులతో ఓటు హక్కు ప్రతిజ్ఞ చేయించారు. తహసీల్దార్ లోకేశ్వరరావు మాట్లాడుతూ, మండలంలో 18 ఏళ్లు నిండిన యువతీ యువకులంతా ఓటర్లుగా పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. అలాగే నాగిరెడ్డిపల్లె ఎంపీయూపీ పాఠశాలలో హెచ్ఎం బాబురెడ్డి ఆధ్వర్యంలో ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఓటరు ఉపయోగించే స్వస్తిక్ మార్క్ ఆకారంలో కూర్చుని ప్రజల్లో చైతన్యం రావాలని ఆకాంక్షించారు. ఎంపీడీఓ అబ్దుల్ రహీమ్, ఎంఈఓ తులసీరాం, ఈఓపీఆర్‌ఆర్డీ శారదాదేవి, డీటీలు ఫణికుమార్, రమేష్, రెవెన్యూ సిబ్బంది, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లెలో..

బైరెడ్డిపల్లె: మండలంలోని సచివాలయాల పరిధిలో గురువారం సీనియర్ సిటిజన్లను ఘనంగా సత్కరించారు. ఓటరు దినోత్సవంపై స్థానిక జెడ్పీ హైస్కూల్లో విద్యార్థులు ప్ల కార్డులు చేతబట్టి ఆయా గ్రామాల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ కుమారస్వామి, వీఆర్‌ఓలు, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

వి.కోటలో..

వి.కోట: స్థానిక బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులతో తహసీల్దార్ చిట్టిబాబు ఓటర్ల దినోత్సవంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

పుంగనూరులో..

పుంగనూరు: జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పట్టణంలోని లీనార్డ్ మున్సిపల్ హైస్కూల్‌లో కమిషనర్ నరసింహప్రసాద్, పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్ విద్యార్థులతో కలసి నిర్వహించారు. ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేయించారు. తహసీల్దార్ సీతారామన్ మాట్లాడారు. సీనియర్ సిటిజన్లను సన్మానించారు. ఎంఈఓలు చంద్రశేఖర్‌రెడ్డి, రెడ్డెన్నశెట్టి, విశ్రాంత ఉద్యోగులు వెంకటపతి, రెడ్డెప్పరెడ్డి, పాఠశాల హెచ్ఎం జ్యోతి, టీచర్లు పాల్గొన్నారు.

చౌడేపల్లెలో..

చౌడేపల్లె: విద్యార్థులు, ఉపాధ్యాయులు, బీఎల్ఓలు, అధికారులతో కలిసి పురవీధుల్లో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఓటు హక్కు ప్రతిజ్ఞ చేశారు. ఇటీవల ఓటు హక్కుకోసం దరఖాస్తు చేసుకున్నవారికి ఓటరు కార్డులను పంపిణీ చేసి సీనియర్ సిటిజన్లను సన్మానించారు. ఎంఈఓ కేశవరెడ్డి మాట్లాడారు.

సోమలలో..

సోమల: 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఈశ్వరయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు కోరారు. గురువారం జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకుని ఉన్నత పాఠశాల విద్యార్థులతో తహసీల్దార్ కార్యాలయం నుంచి బస్టాండు కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు.అలాగే ఏపీయం శివయ్య ఆధ్వర్యంలో వెలుగు కార్యాలయం నుంచి డ్వాక్రా సంఘాల మహిళలు ర్యాలీ చేసి మానవహారం ఏర్పాటు చేశారు. తహసీల్దార్ శ్యాంప్రసాద్ రెడ్డి, హెచ్ఎం తుంగా నాగరాజ, ఆర్ఐ సుబుక్తుల్లా, సీసీ గంగోజీ, వైఎస్సార్‌సీపీ నేతలు నాగభూషణం రెడ్డి, వీవీ రమణ పాల్గొన్నారు.

సదుంలో..

సదుం: ఓటు హక్కు కలిగిన వారు దాని ప్రాముఖ్యతను గ్రహించాలని ఎంఈఓ శ్రీరాములు అన్నారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి ఓటర్ల దినోత్సవంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్త్రీ శక్తి భవనంలో మహిళా సంఘ సభ్యులకు ముగ్గుల పోటీ అనంతరం ర్యాలీ నిర్వహించారు. విజేతలైన మహిళలకు బహుమతులు అందజేశారు. ఏపీయం హరిప్రసాద్, హెచ్ఎం సుబ్రమణ్యం, సీసీలు పాల్గొన్నారు.

పులిచెర్లలో..

పులిచెర్ల(కల్లూరు): జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని పులిచెర్లలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ శేషగిరిరావు మాట్లాడుతూ, ఓటుహక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. సర్పంచ్ రాణెమ్మ, ఎంపీడీఓ రాజశేఖర్, ఎంఈఓలు సిద్ధరామయ్య, తాతయ్య తదితరులుపాల్గొన్నారు.

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని ఎంఈఓ శ్రీనివాసులు అన్నారు. ఓటు హక్కుపై ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఎంఈఓ మాట్లాడారు. డీటీ వెంకటరమణారెడ్డి, లోకేష్, బీఎల్ఓలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రామకుప్పంలో..

రామకుప్పం: ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని తహసీల్దార్ మురళి కోరారు. గురువారం రామకుప్పంలో అవగాహన ర్యాలీ, పోలీస్‌స్టేషన్ కూడలిలో మానవహారం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడారు. ఓటర్లు ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎస్ఐ శివకుమార్,ఎంపీడీఓ రాధాకృష్ణ, ఎంఈఓ నారాయణ, డిప్యూటీ తహసీల్దార్ దిలీప్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గుడుపల్లెలో..

గుడుపల్లె: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఆర్టీసీ బస్టాండు వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ గుర్రప్ప మాట్లాడారు. సీనియర్ సిటిజన్లను సన్మానించారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.











పుంగనూరు: ప్రతిజ్ఞ చేస్తున్న సీతారామన్, నరసింహప్రసాద్, వెంకటరెడ్డి యాదవ్, చౌడేపల్లెలో నిర్వహిస్తున్న మానవ హారం, సోమల: మానవహారం నిర్వహిస్తున్న డ్వాక్రా సంఘాల మహిళలు, పులిచెర్లలో నిర్వహిస్తున్న ర్యాలీ, రామకుప్పంలో..











గుడుపల్లె: ర్యాలీ చేస్తున్న విద్యార్థులు, గంగవరం: గంద్రాజుపల్లె స్కూల్లో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, టీచర్లు, బైరెడ్డిపల్లె: జెడ్పీ హైస్కూల్లో సీనియర్ సిటిజన్లకు సన్మానం, వి.కోటలో నిర్వహిస్తున్న ర్యాలీ, పెద్దపంజాణి: సీనియర్ సిటిజన్లకు సన్మానిస్తున్న అధికారులు

వైఎస్సార్ సీపీని ఆదరించండి



మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గ

గుడుపల్లె: అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తున్న వైఎస్సార్ సీపీని వచ్చే ఎన్నికల్లోనూ ఆదరించాలని ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్ సతీమణి దుర్గ కోరారు. గురువారం గుడుపల్లెలో ఆమె ఇంటింటికీ వెళ్లి ప్రజలను పలకరించారు. మహిళలకు పసుపు కుంకుమ, చీరలు ఇచ్చారు. ఆయా కుటుంబాలు పొందిన పథకాల లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్ సీపీని ఆదరిస్తే కుప్పంకు మంచి భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు. 35 ఏళ్లుగా చంద్రబాబు ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్నా కుప్పం అభివృద్ధి, ప్రజల సంక్షేమాన్ని ఏమాత్రమూ పట్టించుకున్న పాపానపోలేదని విమర్శించారు. కార్యక్రమంలో రెస్కో చైర్మన్ సెంథిల్‌కుమార్, జెడ్పీటీసీ క్రిష్ణమూర్తి, సర్పంచ్ చెన్నరాయన్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఫిష్ ఆంధ్ర మార్కెట్ ప్రారంభం



ఫిష్ ఆంధ్ర మార్కెట్‌ను ప్రారంభిస్తున్న భరత్

కుప్పం: రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కుప్పంలో ఏర్పాటు చేసినా ఫిష్ ఆంధ్ర మార్కెట్ అందరికీ సౌకర్యంగా ఉంటుందని ఎమ్మెల్సీ భరత్ అన్నారు. స్థానిక పంచాయతీ బస్టాండు ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన దుకాణాల్లో ఫిష్ మార్కెట్ సముదాయాన్ని గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కొన్నేళ్లుగా ప్రత్యేకించి చేపల మార్కెట్ లేకపోవడంతో మత్స్యకారులు పట్టణంలో ఎక్కడ పడితే అక్కడ తోపుడు బండ్లపై చేపల విక్రయాలు సాగిస్తుండడంతో ఇబ్బందికరంగా ఉండేదన్నారు. ఈ నేపథ్యంలో ప్రత్యేకంగా ఫిష్ మార్కెట్ ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, వైస్ చైర్మన్ హఫీజ్, నాయకులు మురుగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మైలేరు

- విజేతగా నిలిచిన తమిళనాడు ఎద్దు



పోటీల్లో పరుగులు తీస్తున్న ఎద్దు

వి.కోట: మండలంలోని మిట్టూరులో గురువారం మైలేరు పండుగను ఘనంగా నిర్వహించారు. ఎద్దులను, పాడి పశువులను అలంకరించి బాణసంచా పేలుళ్లు, డప్పు వాయిద్యాలతో గ్రామ వీధుల్లో పరుగులు తీయించారు. వాటిని నిలువరించేందుకు యువత పోటీ పడింది. ఈ పోటీలకు మండలంలోని రైతులే కాక తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల రైతులు సైతం ఎద్దులను తీసుకొచ్చారు. తమిళనాడుకు చెందిన ఎద్దు విజేతగా నిలిచింది. ఆ ఎద్దు యజమానికి మొదటి బహుమతిగా రూ.లక్షను అందజేశారు.

వాలీబాల్ విజేతలు గంగవరం, పెద్దపంజాణి





వాలీబాల్ టోర్నీ విజేతలుగా నిలిచిన గంగవరం(పురుషులు), పెద్దపంజాణి(మహిళల) జట్లు



నియోజకవర్గ స్థాయి వాలీబాల్ పోటీల్లో ఆడుతున్న పురుషుల జట్లు



గుడుపల్లె: జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన పెద్దబదినవాడ ఖో–ఖో క్రీడాకారులు

పలమనేరు: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గ స్థాయి ఆటల పోటీల్లో భాగంగా గురువారం నిర్వహించిన వాలీబాల్ పోటీల పురుషుల విభాగంలో విన్నర్స్‌గా గంగవరం, రన్నర్స్‌గా పలమనేరు, మహిళల విభాగంలో విన్నర్స్‌గా పెద్దపంజాణి, రన్నర్స్‌గా పలమనేరు జట్లు నిలిచాయి. 27న బ్యాడ్మింటన్, 29న క్రికెట్ పోటీలను నిర్వహించనున్నట్టు కార్యక్రమ నోడల్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తున్న ఆర్డీఓ మనోజ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఇక్కడ గెలిచిన జట్లు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటాయన్నారు. కార్యక్రమంలో స్పెషలాఫీసర్ గోవర్ధన్‌రెడ్డి, కిశోర్ నాయక్, ఎంపీడీఓ విద్యాసాగర్ నియోజకవర్గంలోని ఎంఈఓలు, పీడీలు, పీఈటీలు, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు ఖో–ఖో జట్టు

గుడుపల్లె: కుప్పం నియోజకవర్గంలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలకు సంబంధించి ఖో–ఖో విన్నర్స్‌గా నిలిచిన మండలంలోని పెద్దబదినవాడ జట్టు జిల్లా పోటీలకు ఎంపికైందని ఎంపీడీఓ తాజ్‌మస్రూర్ గురువారం తెలిపారు. జట్టు క్రీడాకారులను అభినందించారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం





గౌండర్ మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న భరత్, పెద్దపంజాణి: నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్మన్

కుప్పం రూరల్: కుప్పం మండలం అడవిబూదుగూరుకు చెందిన తిరుపతి గౌండర్ (72), గుడుపల్లె మండలం ఓఎన్ కొత్తూరుకు చెందిన సచివాలయ కన్వీనర్ దేవరాజులు అక్క సుబ్బమ్మ (68) హఠాన్మరణం చెందారు. ఇది తెలుసుకున్న ఎమ్మెల్సీ భరత్ గురువారం వారి మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంత్యక్రియల నిమిత్తం మృతుల కుటుంబాలకు రూ.10వేల చొప్పున ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో హెచ్ ఎం మురుగేష్, దేవరాజులు తదితరులు ఉన్నారు.

నివాళి

పెద్దపంజాణి: మండలంలోని కరసనపల్లె సర్పంచ్ శిరీష సోదరుడు లోకేష్ రెడ్డి అనారోగ్యానికి గురై చెన్నైలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. ఇది తెలుసుకున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు గురువారం మిట్టపల్లెకు వెళ్లి లోకేష్‌రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే పలమనేరు ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చాముండేశ్వరి, వైద్య ఆరోగ్య శాఖ సలహాదారు డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీటీసీలు గురుమూర్తి, చంద్రారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు నాగశంకర్‌రెడ్డి, రాజారెడ్డి, బట్టందొడ్డి శ్రీనివాసులు తదితరులు కూడా నివాళులు అర్పించారు.



వి.కోట: ధనశేఖర్ మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

కార్యకర్త మృతి..ఎమ్మెల్యే నివాళి

వి.కోట: మండలంలోని దయాలపల్లెకు చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త ధనశేఖర్(47) గురువారం మృతి చెందాడు. ఇది తెలుసుకున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ ఆ గ్రామానికి వెళ్లి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ధనశేఖర్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎంపీపీ యువరాజు, నాయకులు భర్కత్, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై నివేదికలు ఇవ్వండి

సదుం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి సచివాలయాల వారీగా నివేదికలు సమర్పించాలని జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప ఆదేశించారు. మండలంలో అభివృద్ధి పనులపై గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జెడ్పీటీసీ, ఎంపీపీ సమీక్షించారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి చొరవతో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేశామని, ఇంకనూ ఏవైనా అభివృద్ధి పనులు చేయవలసిన పక్షంలో వాటిని నివేదికలో తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వరప్రసాద్, సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, డాక్టర్లు పుష్పకుమారి, చైతన్య, ఏపీడీ శ్రీనివాసులు, ఏపీఓ శివశంకర్, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జి ప్రకాష్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ శివారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పలు శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం, సారా స్వాధీనం

పెద్దపంజాణి: కర్ణాటక మద్యం, సారా తరలిస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసులు గురువారం విలేకరులకు తెలిపారు. మండల సరిహద్దులోని రాజుపల్లె చెక్‌పోస్టు వద్ద సిబ్బందితో కలసి వాహనాల తనిఖీ చేశామన్నారు. కరసనపల్లెకు చెందిన శివరాజు తన పల్సర్ వాహనంలో 48 కర్ణాటక మద్యం ప్యాకెట్లు, 5 లీటర్ల సారా తీసుకువస్తుండగా పట్టుకున్నామన్నారు. అతనిపై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్లు ఎస్ఐ చెప్పారు. అక్రమంగా మద్యం తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

మురుగు కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు

రొంపిచెర్ల: వారణాసివారిపల్లెలో సీసీ రోడ్డు, మురుగు కాలువల నిర్మాణానికి ప్రతి పాదనలు రూపొందించాలని సర్పంచ్ ఇబ్రహీంఖాన్ అధికారులను కోరారు. కాలువలు లేక మురుగునీరు రోడ్ల మీదకు చేరుతోందని గ్రామస్తులు నివేదించడంతో సర్పంచ్ స్పందించారు. గురువారం ఆ ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో కార్యదర్శులు నాగరాజ, రవిచంద్రబాబు, మాజీ ఉప సర్పంచ్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.